# మన ప్రజా ప్రతినిధి

ప్రశ్నించడం కోసం...?

RNI NO. TELTEL/2023/90455

ప్రజా ప్రతినిధి NEWS టీ.వి

తెలుగు దినపత్రిక

ఎడిటర్: జి. శ్రీనివాస్ సంపటి : 3 సంచిక :256 శనివారం జులై 11 2026, పేజీలు - 4 వేల : 2/-

epaper.manaprajaprathinidhi.com

PUBLISHED FROM: TELANGANA / ANDHRAPRADESH


## భారత్‌లో హైడ్రోజన్ రైలు యుగానికి శ్రీకారం

- జింద్‌సోనిపత్ మార్గంలో తొలి సేవలు
- స్వచ్ఛమైన రవాణాలో చారిత్రక ముందడుగు
- ప్రపంచ దేశాల సరసన భారత్
- పర్యావరణహిత సాంకేతికతతో కొత్త అధ్యాయం



న్యూఢిల్లీ, జూలై 10 (మనప్రజాప్రతినిధి): దేశ రైల్వే చరిత్రలో సరికొత్త అధ్యాయానికి తెరలేవనుంది. భారతదేశపు తొలి హైడ్రోజన్ ఇంధన రైలు త్వరలోనే పట్టాలెక్కనుంది. జింద్‌సోనిపత్ మధ్య రోజువారీ సర్వీసును ప్రారంభించేందుకు రైల్వే మంత్రిత్వ శాఖ ఆమోదం తెలిపింది. దీంతో స్వచ్ఛమైన ఇంధన సాంకేతికతను వినియోగించే దేశాల జాబితాలో భారత్ కూడా చేరబోతోంది. పర్యావరణ పరిరక్షణ, కార్బన్ ఉద్గారాల తగ్గింపు, ఆధునిక రవాణా వ్యవస్థ లక్ష్యంగా ఈ ప్రాజెక్టును కేంద్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తోంది. హైడ్రోజన్ రైలు సేవలు ప్రారంభానికి ముందు అవసరమైన సాంకేతిక పరీక్షలు తుది దశకు చేరుకున్నాయి. ఇప్పటికే ఢిల్లీజింద్ మార్గంలో ట్రయల్ రన్ విజయవంతంగా నిర్వహించిన రైల్వే శాఖ, అత్యవసర బ్రేకింగ్ వ్యవస్థ, వేగ నియంత్రణ, భద్రతా ప్రమాణాలు, ఇంజిన్ పనితీరు వంటి కీలక అంశాలను పరీక్షించింది. మరో పది నుంచి పన్నెండు రోజుల్లో మిగిలిన పరీక్షలు పూర్తయ్యే అవకాశం ఉందని అధికారులు వెల్లడించారు. అనంతరం రీసెర్చ్ డిజైన్ అండ్ స్టాండర్డ్స్ ఆర్గనైజేషన్ నుంచి అనుమతులు లభించగానే సాధారణ ప్రయాణికుల కోసం ఈ సేవలను ప్రారంభించనున్నారు. ఈ చారిత్రక రైలును ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రారంభించే అవకాశముందని సమాచారం. ప్రస్తుతం ప్రపంచంలో జర్మనీ, జపాన్, చైనా, అమెరికా వంటి కొద్ది దేశాలు మాత్రమే హైడ్రోజన్ రైళ్లను నడుపుతున్నాయి. ఇప్పుడు ఆ జాబితాలో భారత్ కూడా చేరబోతోంది. హైడ్రోజన్ ఫ్యూయల్ సెల్ సాంకేతికత ద్వారా రసాయన చర్యతో విద్యుత్ ఉత్పత్తి చేసి ఈ రైలును నడుపుతారు. ఇందులో కార్బన్ డయాక్సైడ్ లేదా ఇతర కాలుష్య వాయువులు వెలువడవు. కేవలం నీటి ఆవిరి మాత్రమే విడుదల కావడం వల్ల ఇది పూర్తిగా పర్యావరణహిత రవాణా వ్యవస్థగా 2

## మధిర రైతుల ఆశీస్సులే నా బలం

- రైతు ఆశీర్వాద సభ విజయవంతం చేసిన ప్రజలకు భట్టి కృతజ్ఞతలు
- రైతు సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తామని వెల్లడి



2

## వైద్య పరికరాల కొనుగోళ్లకు కొత్త విధానం

- పారదర్శక డిజిటల్ వ్యవస్థకు మంత్రి దామోదర్ రాజనర్సింహ ఆదేశాలు
- ప్రభుత్వ ఆస్పత్రుల్లో నాణ్యమైన వైద్య పరికరాలే లక్ష్యం



2

## 80 వేల మైనారిటీ విద్యార్థులకు కృత్రిమ మేధస్సు శిక్షణ

- ఉచిత ఏఐడిజిటల్ భద్రత కార్యక్రమానికి శ్రీకారం
- భవిష్యత్ ఉద్యోగాలకు విద్యార్థులను సిద్ధం చేయడమే లక్ష్యం



2

## పేదల ఇళ్లను కూల్చం హైడ్రా

- ఎంఎస్, బీఎస్ మక్తా వాసులకు కమిషనర్ భరోసా
- దుష్ప్రచారాలను నమ్మొద్దని ప్రజలకు విజ్ఞప్తి



2

## బాధిత కుటుంబాలకు ఉద్యోగాలు



కరూర్, జూలై 10 (మనప్రజాప్రతినిధి): తమిళనాడు ముఖ్యమంత్రి జోసఫ్ విజయ్ శుక్రవారం కరూర్ జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించిన కార్యక్రమంలో 2025 సెప్టెంబర్ 27న కరూర్‌లో జరిగిన బహిరంగ సభలో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబ సభ్యులకు కరుణా నియామక పత్రాలను అందజేశారు. ఆ ఘటనలో మరణించిన 31 మంది బాధితుల వారసులకు ప్రభుత్వ ఉద్యోగ నియామక పత్రాలను ముఖ్యమంత్రి స్వయంగా అందజేశారు. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. బాధిత కుటుంబాల ఆర్థిక భద్రతను దృష్టిలో ఉంచుకుని కరుణా నియామకాల ప్రక్రియను ప్రభుత్వం పూర్తి చేసినట్లు అధికారులు తెలిపారు. ఈ నిర్ణయం ద్వారా కుటుంబాలకు శాశ్వత ఉపాధి కల్పించడమే లక్ష్యమని పేర్కొన్నారు. నియామక పత్రాలు అందుకున్న కుటుంబ సభ్యులు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. తమ కుటుంబాలకు అండగా నిలిచినందుకు ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలియజేశారు. కరూర్ బహిరంగ సభలో జరిగిన విషాద ఘటన అనంతరం బాధిత కుటుంబాలకు న్యాయం చేయాలనే ఉద్దేశంతో ప్రభుత్వం పలు సహాయక చర్యలు చేపట్టింది. అందులో భాగంగానే కరుణా నియామకాలు కల్పించినట్లు అధికారులు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉన్నతాధికారులు, ప్రభుత్వ ప్రతినిధులు, బాధిత కుటుంబ

## కిడ్నీ బాధితుడికి అండగా పల్లా

- చికిత్స కొనసాగేందుకు ఆర్థిక సహాయానికి హామీ
- ఆసుపత్రికి వెళ్లి బాధితుడిని పరామర్శించిన పల్లా శ్రీనివాసరావు





విశాఖపట్నం, జూలై 10 (మనప్రజాప్రతినిధి): కిడ్నీ మార్పిడి శస్త్రచికిత్స అనంతరం ఆర్థిక ఇబ్బందులతో చికిత్స కొనసాగించలేని పరిస్థితిలో ఉన్న యువకుడికి గాజువాక ఎమ్మెల్యే, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు అండగా నిలిచారు. విశాఖపట్నం జిల్లా మింది గ్రామానికి చెందిన వాడపల్లి రాము చికిత్స కోసం ఇప్పటికే భారీ మొత్తంలో ఖర్చు చేసి, తదుపరి వైద్య వ్యయాలను భరించలేని పరిస్థితిలో ఉండటంతో ఎమ్మెల్యేను ఆశ్రయించారు. గాజువాక టీడీపీ కార్యాలయంలో ఎమ్మెల్యేను కలిసిన బాధిత కుటుంబ సభ్యులు, కిడ్నీ మార్పిడి శస్త్రచికిత్స కోసం ఇప్పటికే రూ. 2.50 లక్షలు ఖర్చు చేశామని, ప్రస్తుతం తదుపరి చికిత్సకు అవసరమైన నిధులు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని వివరించారు. కుటుంబ పరిస్థితిని తెలుసుకున్న పల్లా శ్రీనివాసరావు వెంటనే స్పందించి పూర్తి సహాయం అందిస్తామని భరోసా ఇచ్చారు. అనంతరం ఎమ్మెల్యే స్వయంగా కిమ్స్ ఆసుపత్రికి వెళ్లి చికిత్స పొందుతున్న వాడపల్లి రామును పరామర్శించారు. వైద్యులతో, ఆసుపత్రి యాజమాన్యంతో మాట్లాడి ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అవసరమైన వైద్య సేవలు నిరంతరంగా అందేలా చూడాలని వైద్యులను కోరారు. ఆర్థిక ఇబ్బందుల కారణంగా చికిత్స మధ్యలో ఆగిపోవద్దని, బాధితుడి ప్రాణాలను కాపాడటం అత్యంత ముఖ్యమని పల్లా శ్రీనివాసరావు పేర్కొన్నారు. వైద్య ఖర్చుల భారం తగ్గేలా అవసరమైన సహాయ సహకారాలు అందించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. బాధిత కుటుంబానికి అన్ని విధాలా అండగా ఉంటామని చెప్పారు. ఎమ్మెల్యే స్పందనపై బాధిత కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారంతో పాటు అత్యవసర పరిస్థితుల్లో మానవత్వంతో స్పందిస్తూ అవసరమైన సహాయం అందిస్తున్న పల్లా శ్రీనివాసరావు చర్యను స్థానికులు అభినందించారు.

# భారత్‌లో హైడ్రోజన్ రైలు యుగానికి శ్రీకారం

మెదటి పేజీ తరువాయి




నిలుస్తోంది. భవిష్యత్తులో గ్రీన్ ఎనర్జీ వినియోగానికి ఇది కీలక మైలురాయిగా భావిస్తున్నారు. ఈ రైలు గంటకు 75 కిలోమీటర్ల గరిష్ఠ వేగంతో ప్రయాణిస్తుంది. జింద్‌లో ప్రత్యేకంగా హైడ్రోజన్ నిల్వ కేంద్రం, ఇంధనం నింపే సదుపాయాన్ని ఏర్పాటు చేశారు. కంప్రెస్డ్ హైడ్రోజన్ గ్యాస్ నిల్వ, సరఫరాకు అవసరమైన అనుమతులను సంబంధిత భద్రతా సంస్థలు ఇప్పటికే మంజూరు చేశాయి. ఈ ప్రాజెక్టు విజయవంతమైతే దేశంలోని ఇతర మార్గాల్లో కూడా హైడ్రోజన్ రైలు సేవలను విస్తరించేందుకు రైల్వే శాఖ ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. డీజిల్ రైళ్లతో పోలిస్తే హైడ్రోజన్ రైళ్లు పర్యావరణానికి ఎలాంటి హాని కలిగించవు. డీజిల్ ఇంజిన్ల నుంచి వెలువడే కాలుష్య వాయువులు, భారీ శబ్దం ఈ రైలులో ఉండవు. విద్యుదీకరణ కోసం భారీగా మౌలిక సదుపాయాల ఏర్పాటు అవసరం లేకపోవడం వల్ల దీర్ఘకాలంలో నిర్వహణ వ్యయం కూడా తగ్గుతుంది. స్వచ్ఛమైన ఇంధనం, తక్కువ నిర్వహణ ఖర్చు, కాలుష్య రహిత ప్రయాణం వంటి ప్రయోజనాలతో భవిష్యత్తు రవాణా వ్యవస్థకు హైడ్రోజన్ రైలు ప్రత్యామ్నాయంగా నిలవనుంది. చెన్నైలోని ఇంటిగ్రల్ కోచ్ ఫ్యాక్టరీలో తయారైన ఈ రైలు ప్రపంచంలోనే బ్రాడ్‌గేజ్‌పై నడిచే అత్యంత శక్తివంతమైన హైడ్రోజన్ రైళ్లలో ఒకటిగా నిలవనుంది. రెండు పవర్ కార్లు, ఎనిమిది ప్రయాణికుల బోగీలతో కూడిన ఈ రైలులో ఆటోమేటిక్ తలుపులు, డిజిటల్ సమాచార వ్యవస్థ, ఆధునిక అంతర్గత అలంకరణ, ప్రయాణికుల భద్రతకు అనుగుణమైన సదుపాయాలు ఏర్పాటు చేశారు. భారత రైల్వేలో సాంకేతిక విప్లవానికి నాంది పలుకుతూ, స్వచ్ఛమైన ఇంధన వినియోగంలో దేశాన్ని కొత్త దిశగా తీసుకెళ్లే ప్రాజెక్టుగా ఈ హైడ్రోజన్ రైలు నిలవనుందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

# మధిర రైతుల ఆశీస్సులే నా బలం

మెదటి పేజీ తరువాయి



నంద్యాల, జులై 9 (మన ప్రజాప్రతినిధి): నంద్యాల జిల్లా బేతంచెర్ల మండలం గుట్టుపల్లె గ్రామంలో 22ఏ జాబితాలో నమోదైన భూములకు రాష్ట్ర ప్రభుత్వం విముక్తి కల్పించింది. ఈ మేరకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు స్వయంగా బనగానపల్లె తహసీల్దార్ కార్యాలయానికి వెళ్లి రైతులకు 22ఏ జాబితా తొలగింపు ఉత్తర్వులను అందజేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ గతంలో వివిధ కారణాలతో 22ఏ జాబితాలో చేరిన భూముల సమస్యలను పరిష్కరించి రైతులకు న్యాయం చేయడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. భూములపై రైతుల హక్కులను పరిరక్షిస్తూ వివాదాలకు శాశ్వత పరిష్కారం చూపేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. రైతులు తమ భూములపై పూర్తి హక్కులతో వ్యవసాయ కార్యకలాపాలు కొనసాగించేలా పరిపాలనా ప్రక్రియను సులభతరం చేస్తున్నామని సీఎం పేర్కొన్నారు. భూ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని, రైతులకు ఇబ్బందులు లేకుండా చర్యలు కొనసాగుతాయని తెలిపారు. ఉత్తర్వులు అందుకున్న రైతులు తమ సమస్యను పరిష్కరించినందుకు ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో రెవెన్యూ అధికారులు, ప్రజాప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు.

# వైద్య పరికరాల కొనుగోళ్లకు కొత్త విధానం

హైదరాబాద్, జూలై 10 (మనప్రజాప్రతినిధి): ప్రభుత్వ ఆస్పత్రుల్లో నాణ్యమైన వైద్య పరికరాలను వేగంగా, పారదర్శకంగా అందుబాటులోకి తీసుకురావడమే లక్ష్యంగా వైద్య పరికరాల కొనుగోలు విధానంలో సమూల మార్పులు తీసుకురావాలని రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అధికారులను ఆదేశించారు. కొనుగోలు ప్రక్రియలో పారదర్శకత, జవాబుదారీతనం, సాంకేతికతకు అత్యధిక ప్రాధాన్యం ఇస్తూ కొత్త విధానానికి సంబంధించిన సమగ్ర ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సూచించారు. శుక్రవారం హైదరాబాద్‌లోని కోఠిలో ఉన్న తెలంగాణ మెడికల్ సర్వీసెస్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (టీజీఎంఎస్ఐడీసీ) కార్యాలయంలో నిర్వహించిన సమీక్ష సమావేశంలో మంత్రి వైద్య పరికరాల కొనుగోలు, టెండర్ ప్రక్రియ, పరికరాల పనితీరు, నిర్వహణ, మరమ్మతులపై విస్తృతంగా సమీక్షించారు. ప్రభుత్వ ఆస్పత్రుల్లో ఏర్పాటు చేసే ప్రతి పరికరం అత్యుత్తమ నాణ్యతతో ఉండటంతో పాటు నిర్ణీత గడువులోగా అందుబాటులోకి రావాలని స్పష్టం చేశారు. కొనుగోలు ప్రక్రియను పూర్తిగా డిజిటలైజ్ చేయాలని మంత్రి ఆదేశించారు. ఇండెంట్ నమోదు నుంచి టెండర్, కొనుగోలు, సరఫరా, ఆస్పత్రిలో ఏర్పాటు వరకు ప్రతి దశను ఆన్‌లైన్‌లో పర్యవేక్షించే ఎండ్–టు–ఎండ్ డిజిటల్ వ్యవస్థను త్వరితగతిన అమలు చేయాలని సూచించారు. దీనివల్ల కొనుగోలు ప్రక్రియలో పారదర్శకత పెరగడంతో పాటు జాప్యాలు, లోపాలను నివారించే అవకాశం ఉంటుందని తెలిపారు. రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ ఆస్పత్రుల్లో ఉన్న వైద్య పరికరాల పనితీరును నిరంతరం పర్యవేక్షించేందుకు కేంద్రీకృత డ్యాష్‌బోర్డ్‌ను ఏర్పాటు చేయాలని మంత్రి ఆదేశించారు. ప్రతి పదిహేను రోజులకు ఒకసారి ఈ డ్యాష్‌బోర్డ్‌ను ఉన్నతాధికారులు సమీక్షించి, పనిచేయని పరికరాలను వెంటనే మరమ్మతు చేసేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజలకు నిరంతర వైద్య సేవలు అందించడంలో పరికరాల పనితీరు కీలకమని పేర్కొన్నారు. ప్రస్తుతం అమల్లో ఉన్న వార్షిక నిర్వహణ ఒప్పందాలను సమీక్షించి, సేవా ప్రమాణాలను పాటించని సంస్థలపై కఠిన చర్యలు తీసుకునేలా నిబంధనలు సవరించాలని మంత్రి ఆదేశించారు. నిర్వహణలో నిర్లక్ష్యం ప్రదర్శించే సంస్థలపై జరిమానాలు విధించే విధానాన్ని అమలు చేయాలని సూచించారు. వైద్య పరికరాల నిర్వహణలో రాజీకి తావులేదని స్పష్టం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా వైద్య పరికరాల పనితీరును క్షేత్రస్థాయిలో పర్యవేక్షించేందుకు ఎనిమిది మంది బయోమెడికల్ ఇంజినీర్లను నియమించాలని మంత్రి ఆదేశించారు. హైదరాబాద్ ప్రాంతానికి నలుగురు, తూర్పు, పడమర, ఉత్తర, దక్షిణ జోన్లకు ఒక్కొక్కరిని నియమించి పర్యవేక్షణను మరింత బలోపేతం చేయాలని సూచించారు. ఈ సమావేశంలో టీజీఎంఎస్ఐడీసీ మేనేజింగ్ డైరెక్టర్ గౌరవ్ ఉప్పల్, వైద్య విద్య డైరెక్టర్ నరేంద్ర కుమార్, ప్రజారోగ్య డైరెక్టర్ రవీంద్ర నాయక్ తదితర

# 80 వేల మైనారిటీ విద్యార్థులకు కృత్రిమ మేధస్సు శిక్షణ

మెదటి పేజీ తరువాయి




హైదరాబాద్, జూలై 10 (మనప్రజాప్రతినిధి): తెలంగాణలోని మైనారిటీ విద్యార్థులను భవిష్యత్ సాంకేతిక ప్రపంచానికి సిద్ధం చేసే దిశగా రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. మైనారిటీస్ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ సొసైటీ (టీఎంఆర్ఈఐఎస్) పరిధిలోని 205 పాఠశాలలు, కళాశాలల్లో చదువుతున్న సుమారు 80 వేల మంది విద్యార్థులకు కృత్రిమ మేధస్సు (ఏఐ) అవగాహన, డిజిటల్ భద్రత శిక్షణ అందించే భారీ కార్యక్రమాన్ని ప్రకటించింది. ఈ కార్యక్రమాన్ని మైనారిటీల సంక్షేమ శాఖ మంత్రి మహ్మద్ అజహరుద్దీన్ ప్రారంభించారు. టీఎంఆర్ఈఐఎస్, మాస్క్ నెక్స్ట్‌జెన్, డాక్సా కన్సల్టింగ్ ప్రైవేట్ లిమిటెడ్ భాగస్వామ్యంతో ఈ కార్యక్రమం అమలు కానుంది. ఆగస్టు 15 నుంచి ప్రారంభమయ్యే ఈ శిక్షణను పూర్తిగా ఉచితంగా అందించనున్నారు. ప్రభుత్వం లేదా విద్యార్థులపై ఎలాంటి ఆర్థిక భారం లేకుండా సామాజిక బాధ్యతతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు అధికారులు వెల్లడించారు. ఈ సందర్భంగా మంత్రి మహ్మద్ అజహరుద్దీన్ మాట్లాడుతూ, ప్రపంచవ్యాప్తంగా కృత్రిమ మేధస్సు వేగంగా విస్తరిస్తున్న నేపథ్యంలో మైనారిటీ విద్యార్థులు వెనుకబడకుండా ఉండేందుకు ఈ కార్యక్రమాన్ని రూపొందించినట్లు తెలిపారు. సాంకేతిక పరిజ్ఞానం, డిజిటల్ అవగాహన, విమర్శనాత్మక ఆలోచన, నాయకత్వ లక్షణాలు వంటి అంశాల్లో విద్యార్థులను తీర్చిదిద్దడమే లక్ష్యమన్నారు. ఏఐ రంగంలో తెలంగాణ విద్యార్థులు నాయకులుగా ఎదగాలని ప్రభుత్వం కోరుకుంటోందని చెప్పారు. మహిళా సాధికారతకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని మంత్రి పేర్కొన్నారు. ముఖ్యంగా మైనారిటీ బాలికలు అత్యాధునిక సాంకేతిక విద్యను అభ్యసించి ఉద్యోగ, వ్యాపార రంగాల్లో రాణించేలా ప్రత్యేక అవకాశాలు కల్పిస్తున్నామని వివరించారు. విద్య, సాంకేతిక నైపుణ్యాలు, ఆత్మవిశ్వాసం కలిగిన యువతే రాష్ట్ర భవిష్యత్తుకు బలమని ఆయన అన్నారు. గేమిఫైడ్ స్వీయ–అభ్యాస డిజిటల్ వేదిక ద్వారా ఈ శిక్షణ అందించనున్నారు. ఇందులో కృత్రిమ మేధస్సు, డిజిటల్ భద్రత, ఇంగ్లీష్ కమ్యూనికేషన్, నాయకత్వ నైపుణ్యాలు, విమర్శనాత్మక ఆలోచన, ఆవిష్కరణలపై ఇంటరాక్టివ్ పాఠాలు ఉంటాయి. దేశంలో మైనారిటీ విద్యార్థుల కోసం చేపడుతున్న అతిపెద్ద ఏఐ విద్యా కార్యక్రమాల్లో ఇది ఒకటిగా నిలవనుండగా, తెలంగాణను సాంకేతికత, ఆవిష్కరణలు, సమగ్ర అభివృద్ధికి ఆదర్శ రాష్ట్రంగా తీర్చిదిద్దే ప్రయత్నాలకు ఇది మరింత బలం చేకూరుస్తుందని అధికారులు పేర్కొన్నారు

# వెనుకబడిన వర్గాలకే మా తొలి ప్రాధాన్యం

అశ్వారావుపేట, జూలై 10 (మనప్రజాప్రతినిధి): అశ్వారావుపేట నియోజకవర్గంలోని అశ్వారావుపేట మండలం కొత్తగంగారం నాయకపోడ్ గూడెంలో తెలంగాణ రక్షణ సేన చీఫ్ కల్వకుంట్ల కవిత పర్యటించి గ్రామ ప్రజలతో ముఖాముఖి సమావేశమయ్యారు. గ్రామస్థుల సమస్యలను అడిగి తెలుసుకున్న ఆమె, నాయకపోడ్ సమాజానికి అన్ని విధాలా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. రాష్ట్రంలో వెనుకబడిన వర్గాలకు రాజకీయ, సామాజిక, ఆర్థిక న్యాయం చేయడమే తమ పార్టీ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడిన కవిత, రాష్ట్రంలో ఇప్పటికే ఎన్నో రాజకీయ పార్టీలు ఉన్నప్పటికీ ప్రజల జీవితాల్లో నిజమైన మార్పు తీసుకురావాలనే ఉద్దేశంతోనే తెలంగాణ రక్షణ సేనను స్థాపించినట్లు తెలిపారు. పాత రాజకీయాలకు భిన్నంగా సామాజిక న్యాయం, సమాన అవకాశాలు, అణగారిన వర్గాల అభ్యున్నతే పార్టీ సిద్ధాంతమని చెప్పారు. ముఖ్యంగా ఆదివాసీలు, గిరిజనులు, ఎస్సీలు, మైనారిటీలు, మహిళలు, యువతకు రాజకీయాల్లో తగిన ప్రాధాన్యం కల్పించేందుకు కట్టుబడి ఉన్నామని పేర్కొన్నారు. నాయకపోడ్ సమాజం ఇప్పటికీ తమ గుర్తింపు కోసం పోరాడాల్సిన పరిస్థితి దురదృష్టకరమని కవిత అన్నారు. జనాభా లెక్కల్లో కూడా తమ జాతికి సరైన గుర్తింపు లేదని స్థానికులు చెబుతున్న విషయాన్ని ప్రస్తావిస్తూ, ప్రతి జాతికి తన అస్థిత్వం, గౌరవం ఉండాలని చెప్పారు. నాయకపోడ్ సమాజం నుంచి ఎమ్మెల్యేలు, జెడ్పీటీసీలు, ఇతర ప్రజాప్రతినిధులు రావాల్సిన అవసరం ఉందని, తమ పార్టీ నుంచే ఆ ప్రక్రియకు శ్రీకారం చుడతామని హామీ ఇచ్చారు. అవసరమైతే వారి హక్కుల కోసం ఢిల్లీ వరకు వెళ్లి పోరాడతామని ప్రకటించారు. విద్య, వైద్యం, ఉపాధి, రైతు సంక్షేమం, యువత స్వయం ఉపాధి తమ పార్టీ పాంచజన్య కార్యక్రమంలోని ప్రధాన అంశాలని కవిత వివరించారు. ఆదివాసీ, గిరిజన విద్యార్థులకు ఉచిత విద్య, నాణ్యమైన వైద్యం అందుబాటులో ఉండాలని, ప్రభుత్వ స్కాలర్‌షిప్‌లు సకాలంలో అందాలని అన్నారు. యువత వ్యాపారాలు ప్రారంభించేందుకు తక్కువ వడ్డీతో రుణాలు అందించే విధానాన్ని తీసుకువస్తామని, రైతులకు ప్రభుత్వ కార్యాలయాల్లో ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేసి గౌరవప్రదమైన సేవలు అందిస్తామని హామీ ఇచ్చారు. రైతును నిజంగా రాజుగా నిలబెట్టే పాలన అందిస్తామని పేర్కొన్నారు. ఏజెన్సీ ప్రాంతాల్లో గిరిజనుల హక్కులను పరిరక్షించే జీవో నంబర్3ను కచ్చితంగా అమలు చేయాలని కవిత డిమాండ్ చేశారు. ఐటీడీఏ ఏర్పాటు, ఆదివాసీ ప్రాంతాల్లో విద్యుత్, రహదారులు, తాగునీరు వంటి మౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేస్తున్నాయని విమర్శించారు. కేంద్రం నుంచి వచ్చే నిధులను ఆదివాసీల అభివృద్ధికే వినియోగించాలని, అన్ని వర్గాలకు వారి జనాభా నిష్పత్తి ప్రకారం అవకాశాలు, నిధులు దక్కాలని అన్నారు. సామాజిక న్యాయం సాధించినప్పుడే తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావానికి పూర్తి అర్థం ఉంటుందని వ్యాఖ్యానించారు. మహిళలకు కూడా సమాన అవకాశాలు కల్పించడమే తమ లక్ష్యమని కవిత తెలిపారు. “ఇన్నాళ్లు అన్నల పాలన చూశారు... ఇప్పుడు ఒక అక్క పార్టీ ఎలా ఉంటుందో చూడండి“ అంటూ ప్రజలను ఉద్దేశించి పిలుపునిచ్చారు. తమ పార్టీ ఏర్పడి 74 రోజులే అయినప్పటికీ ప్రజల ఆశీర్వాదంతో రాష్ట్రంలో ప్రత్యామ్నాయ రాజకీయ శక్తిగా ఎదుగుతామని విశ్వాసం వ్యక్తం చేశారు. యువత, మహిళలు, రైతులు, ఆదివాసీలు తమతో కలిసి నడవాలని కోరుతూ, తెలంగాణ రక్షణ సేన అన్ని రాజకీయ పార్టీలకు భిన్నంగా ప్రజల కోసం పనిచేసే పార్టీగా నిలుస్తుందని స్పష్టం చేశారు.



# పేదల ఇళ్లను కూల్చం హైడ్రా

మెదటి పేజీ తరువాయి



హైదరాబాద్, జూలై 10 (మన ప్రజాప్రతినిధి): హుస్సేన్‌సాగర్ సమీపంలోని ఎంఎస్ మక్తా, బీఎస్ మక్తా ప్రాంతాల్లో నివసిస్తున్న పేద కుటుంబాల ఇళ్లను హైడ్రా కూల్చివేయదని హైడ్రా కమిషనర్ ఏ.వి. రంగనాథ్ స్పష్టం చేశారు. పేదల ఇళ్లను తొలగించడం ప్రభుత్వ విధానం కాదని, ప్రజలు ఎలాంటి ఆందోళనకు గురికావాల్సిన అవసరం లేదని ఆయన భరోసా ఇచ్చారు. హుస్సేన్‌సాగర్ పూర్తి ట్యాంక్ స్థాయి (ఎఫ్‌టీఎల్) పరిధిలోని ఇళ్లకు హైడ్రా నోటీసులు జారీ చేసిందంటూ జరుగుతున్న ప్రచారం పూర్తిగా అవాస్తవమని పేర్కొన్నారు. శుక్రవారం ఆయా ప్రాంతాల్లో పర్యటించిన కమిషనర్ స్థానిక ప్రజలతో నేరుగా సమావేశమై వారి సందేహాలకు సమాధానాలు ఇచ్చారు. హైడ్రా ఏర్పాటుకు ముందే నిర్మించబడిన పేదల నివాసాల విషయంలో ప్రభుత్వం ఎలాంటి కఠిన చర్యలు తీసుకోదని స్పష్టం చేశారు. కొందరు స్వార్థ ప్రయోజనాల కోసం తప్పుడు ప్రచారం చేస్తూ అమాయక ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని, అలాంటి ప్రచారాలను నమ్మవద్దని సూచించారు. హుస్సేన్‌సాగర్ ఎఫ్‌టీఎల్ పరిధిలోని ఇళ్లకు నోటీసులు ఇచ్చినట్లు తప్పుడు ప్రచారం చేయడమే కాకుండా, ప్రజలను రెచ్చగొట్టి నిరసనలకు ప్రేరేపించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని కమిషనర్ హెచ్చరించారు. వాస్తవ పరిస్థితిని ప్రజలకు వివరించేందుకే తాను స్వయంగా వచ్చానని, ఎలాంటి అపోహలు పెట్టుకోవద్దని కోరారు. పేదల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్న కమిషనర్, గతంలో అంబర్‌పేట బతుకమ్మకుంట చెరువు పునరుద్ధరణ సమయంలో కూడా ఇప్పటికే నివసిస్తున్న పేదల ఇళ్లను మినహాయించి అభివృద్ధి పనులు చేపట్టిన విషయాన్ని గుర్తు చేశారు. అలాగే రామంతాపూర్ పెద్ద చెరువు పరిధిలో నివసిస్తున్న పేదలను ఖాళీ చేయించి వారికి డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల మంజూరుకు సిఫారసు చేసినట్లు వివరించారు. కమిషనర్ వివరణతో స్థానికులు ఊరట వ్యక్తం చేశారు. నేరుగా తమ వద్దకు వచ్చి ప్రభుత్వ వైఖరిని స్పష్టంగా తెలియజేయడం సంతోషకరమని చెప్పారు. తప్పుడు ప్రచారాలతో ప్రజల్లో అనవసర భయాందోళనలు సృష్టించే ప్రయత్నాలను నమ్మకుండా అధికారుల నుంచి వచ్చే అధికారిక సమాచారాన్నే విశ్వసించాలని కమిషనర్ మరోసారి విజ్ఞప్తి చేశారు.

# ఇల్లంతకుంట మండలంలో విద్యాసంస్థలు బంద్ విజయవంతం



మన ప్రజాప్రతినిధి/మనకొండూరు తేదీ 10 జూలై: రాష్ట్రవ్యాప్తంగా వామపక్ష విద్యార్థి సంఘాల రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు ఇల్లంతకుంట మండలంలో విద్యాసంస్థల బంద్ విజయవంతంగా అయ్యింది. ఏఐఎస్ఎఫ్ రాజన్న సిరిసిల్ల జిల్లా కార్యదర్శి మంద అనిల్ కుమార్ మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ విద్యను నిర్లక్ష్యం చేస్తూ విద్యార్థులను విద్యకు దూరం చేసే కుట్ర చేస్తుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి దాదాపు రెండున్నర సంవత్సరాలు అవుతున్న విద్యారంగ సమస్యలు పరిష్కరించమంటే రాష్ట్ర ప్రభుత్వం నిమ్మకు నీరు ఎట్టనట్టు వ్యావహరించడం బాధాకరమైన అన్నారు. రాష్ట్రంలో 27 వేల ప్రభుత్వ పాఠశాలను 4 వేల కస్టర్ గా చేసి పేద విద్యార్థులను విద్యకు దూరం చేసే కుట్ర ఈ రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న ఆరోపించారు. తక్షణమే రాష్ట్రవ్యాప్తంగా ఫీజు నియంత్ర చట్టాన్ని అమలు చేసి ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలను అరికట్టాలని వారి డిమాండ్ చేశారు. అదేవిధంగా రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్ లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్ లను 7వేల కోట్లను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఆనాడు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు టిపిసిసి చీ ఫ్ నేటి ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి మేం అధికారంలోకి వస్తే విద్యార్థులకు రావాల్సిన ఫీజు బకాయిలను వెంటనే చెల్లిస్తామని చెప్పి రెండున్నర సంవత్సరాలు కావస్తున్న ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయడంపై అంతర్యం ఏమిటనే ప్రశ్నించారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి పెండింగ్లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయండి డిమాండ్ చేశారు. తక్షణమే రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ విద్యాసంస్థల్లో మౌలిక సదుపాయాలు కల్పించి ప్రభుత్వ విద్య విద్యార్థులకు తల్లిదండ్రులకు భరోసా కల్పించాల్సిన బాధ్యత ఈ ప్రభుత్వంపై ఉందని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు పెండెల అధిత్య, నాయకులు చరణ్, కార్తీక్, మహేష్, రాజు, అనిల్, ఈశ్వర్, జానీ తదితరులు పాల్గొన్నారు

# వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో విద్యాసంస్థల బంద్ విజయవంతం `AISF`AIYF




నేరేడుచర్ల (మనప్రజాప్రతినిధి దినపత్రిక): తెలంగాణ రాష్ట్రంలో విద్యా వ్యవస్థ తీవ్రమైన సంక్షోభాన్ని ఎదుర్కొంటోందని . ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలు, విశ్వవిద్యాల యాల్లో అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది కొరత, మౌలిక వసతుల లేమి, హాస్టళ్లలో దయనీయ పరిస్థితులు, స్కాలర్షిప్లు, ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు, ప్రైవేట్ విద్యాసంస్థల ఫీజుల దోపిడీ, విద్యార్థుల భద్రత వంటి అనేక సమస్యలు పేరుకుపోయినా రాష్ట్ర ప్రభుత్వం వాటి పరిష్కారంపై నిర్లక్ష్య వైఖరిని అవలంబి స్తోందని.. ఏఐఎస్ఎఫ్ జిల్లా కమిటీ సభ్యుడు కొమర్రాజు వెంకట్ ఏఐవైఎఫ్ మండల అధ్యక్షుడు పరికె భరత్ పట్టణ అధ్యక్షుడు వాడాల భాస్కర్ అన్నారు వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర విద్యారంగ సమస్యలు పరిష్కారం చేయాలని కోరుతూ సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల లో ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో విద్యాసంస్థల బంద్ చేసిన సందర్భంగా ఏ ఐ ఎస్ ఎఫ్- ఏఐవైఎఫ్ నాయకులు మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రభుత్వ విద్యను పరిరక్షించాలని, విద్యార్థుల న్యాయమైన సమస్యలను తక్షణమే పరిష్కరించాలని, విద్యారంగాన్ని నిర్వీర్యం చేసే విధానాలను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ ఏఐఎస్ఎఫ్ మరియు ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో ఈ బంద్ నిర్వహిస్తున్నామని . రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలల్లో ఖాళీగా ఉన్న అధ్యాపక, అధ్యాపకేతర పోస్టులను వెంటనే భర్తీ చేయాలని, అన్ని విద్యాసంస్థల్లో మౌలిక వసతులు కల్పించాలని, హాస్టళ్లలో నాణ్యమైన భోజనం, తాగునీరు, వైద్య సదుపాయాలు అందించాలని, ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని, ప్రైవేట్ విద్యాసంస్థల ఫీజుల దోపిడీని అరికట్టి ఫీజు నియంత్రణ చట్టాన్ని అమలు చేయాలని, మహిళా విద్యార్థుల భద్రతకు అవసరమైన చర్యలు చేపట్టి ప్రతి విద్యాసంస్థలో ఐసీసీ కమిటీలను ఏర్పాటు చేయాలని, విద్యార్థి సంఘాల ఎన్నికలు నిర్వహించాలని, కాంట్రాక్ట్ అధ్యాపకుల సమస్యలను పరిష్కరించాలని, జాతీయ విద్యా విధానం (ఎన్ఈపీ-2020) అమలును నిలిపివేసి ప్రభుత్వ విద్యను బలోపేతం చేయాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల సమస్యలు పరిష్కరించడం ప్రభుత్వ రాజ్యాంగబద్ధమైన బాధ్యత. కానీ ప్రభుత్వం ఆ బాధ్యతను విస్మరించి విద్యారంగాన్ని నిర్లక్ష్యం చేస్తోంది. విద్యను కాపాడుకోవడం, ప్రభుత్వ విద్యాసంస్థలను బలోపేతం చేయడం, విద్యార్థుల హక్కులను సాధించుకోవడం కోసం వామపక్ష విద్యార్థి సంఘాలు ప్రజా సంఘాలు ఐక్య ఉద్యమాలు చేయాలని విజ్ఞప్తి చేశారు ఈకా ర్యక్రమంలో కొమర్రాజు సాయి అకిరా నందన్ నిఖిల్ చక్రవర్తి హరీష్ జయంత్ లు పాల్గొన్నారు.

# నూతన ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన సిహెచ్ గోపాల్ రెడ్డి



నేరేడుచర్ల (మన ప్రజాప్రతినిధి దినపత్రిక )నేరేడుచర్ల పోలీస్ స్టేషన్ నూతన సబ్ ఇన్స్పెక్టర్ (ఎస్ఐ)గా సీహెచ్. గోపాల్ రెడ్డి శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఆయన కోదాడ రూరల్ పోలీస్ స్టేషన్లో ఎస్సై గా విధులు నిర్వహించారు. ఇటీవల జరిగిన బదిలీల్లో భాగంగా నేరేడుచర్లకు నియమితులై బాధ్యతలు స్వీకరించారు. అనంతరం పోలీస్ స్టేషన్ అధికారులు, సిబ్బంది నూతన ఎస్సై కి ఘనంగా స్వాగతం పలికారు. ప్రజలకు సత్వర, పారదర్శక పోలీసు సేవలు అందించడంతో పాటు శాంతిభద్రతల పరిరక్షణకు ప్రాధాన్యత ఇస్తూ విధులు నిర్వహిస్తానని, ఆయన తెలిపారు. ఇదిలా ఉండగా, నేరేడుచర్లలో గతంలో విధులు నిర్వహించిన ఎస్సై సైదిరెడ్డి జిల్లా పోలీసు కార్యాలయం (ఎస్పీ ఆఫీస్)కు బదిలీ అయినట్లు పోలీసు వర్గాలు వెల్లడించాయి.

# గన్‌మెన్ తండ్రి మృతికి ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి నివాళి



మన ప్రజా ప్రతినిధి దినపత్రిక, జనగామ నియోజకవర్గం :జనగామ నియోజకవర్గం. రఘునాథపల్లి మండలం కోమల గ్రామానికి చెందిన జనగామ ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి,గన్‌మెన్ పెరబోయిన వెంకటేశ్వర్లు తండ్రి కొమురయ్య, అనారోగ్యంతో మృతి చెందారు. ఈ విషయం తెలు సుకున్న ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి,శుక్రవారం కోమల గ్రామం లోని వారి నివాసానికి చేరుకుని కొమురయ్య చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం పెరబోయిన వెంకటేశ్వ ర్లుతో పాటు కుటుంబ సభ్యులను పరామర్శించారు. కొమురయ్య మృతి పట్ల తన ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.

# మహాత్మా జ్యోతిబా పూలే పాఠశాల సదాశివపేటను ఆకస్మిక సందర్శన మండల విద్యాధికారి యన్ శంకర్



సదాశివపేట మండల్//(మన ప్రజా ప్రతినిధి ): శుక్రవారం రోజున మహాత్మా జ్యోతిబా పూలే పాఠశాల, సదాశివపేట లో మధ్యాహ్న భోజన సమయంలో మండల విద్యాధికారి యన్. శంకర్ సదాశివపేటలోని మహాత్మా జ్యోతిబా పూలే పాఠశాలను సందర్శించి పరిశీలించారు. మధ్యాహ్న భోజన పథకం విద్యార్థులకు అందిస్తున్న భోజన నాణ్యత, పరిశుభ్రత, మెనూ అమలును పరిశీలించారు. వంటశాల, స్టోర్ రూమ్‌ను తనిఖీ చేశారు. పాఠశాలలోని బాలికల మరుగుదొడ్ల పరిశుభ్రత, నీటి సౌకర్యం, నిర్వహణ తీరును పరిశీలించారు. బాలికల చదవడం, రాయడం, అర్థం చేసుకోవడం, అన్వయించడం అనే చతుర్విధ ప్రక్రియలలో వారి స్థాయిని తెలుసుకున్నారు. కొంతమంది విద్యార్థులతో నేరుగా మాట్లాడి పఠన, లేఖన నైపుణ్యాలను పరీక్షించారు. పరిశీలన అనంతరం మండల విద్యాధికారి యన్ శంకర్ ప్రిన్సిపల్ స్వప్న మరియు ఉపాధ్యాయులతో సమావేశమయ్యారు. విద్యార్థుల అభ్యసన స్థాయిలను మరింత మెరుగుపరిచేందుకు తీసుకోవాల్సిన చర్యలు, మరుగుదొడ్ల నిర్వహణలో పాటించాల్సిన జాగ్రత్తలు, మధ్యాహ్న భోజనం నాణ్యతను కొనసాగించే విధానాలపై పలు సూచనలు చేశారు. పాఠశాలలో మొత్తం పరిస్థితిపై సంతృప్తి వ్యక్తం చేస్తూ, లోటుపాట్లను సరిదిద్దుకోవాలని సూచించారు. ఈ ఆకస్మిక తనిఖీ పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు మరింత బాధ్యతాయుతంగా పనిచేసేందుకు దోహదపడుతుంది. విద్యార్థుల సంక్షేమమే ధ్యేయంగా మండల విద్యాధికారి చేపట్టిన ఈ సందర్శన ప్రాధాన్యత సంతరించుకుంది.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే పల్లా



మన ప్రజా ప్రతినిధి దినపత్రిక, తరిగొప్పుల, జనగామ నియోజకవర్గం: జనగామ నియోజకవర్గం. తరిగొప్పుల మండల కేంద్రంలోని రాజరాజేశ్వ గార్డెన్స్ లో శుక్రవారం జరిగిన మాజీ సర్పంచ్ దామెర ప్రభుదాసు, కూతురు నిషి వివాహ నికి ముఖ్య అతిధిగా జనగామ ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. ఆయన వెంట బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, ఉన్నారు

# చేర్యాల పట్టణ కేంద్రంలోని మూడో వార్డులో డ్రై డే -ఫ్రైడే కార్యక్రమం




మన ప్రజా ప్రతినిధి దినపత్రిక, చేర్యాల, జనగామ నియోజక వర్గం: జనగామ నియోజకవర్గం. చేర్యాల మున్సిపాలిటీ పరిధిలోని మూడవ వార్డు కౌన్సిలర్ కొమ్ము రాజేశ్వరి నర్సింగరావు, డ్రై డే.. ఫ్రైడే కార్యక్రమాన్ని వార్డు లోని సుందరయ్య నగర్ లో పరిసరాల పరిశుభ్రత కార్యక్రమాన్ని నిర్వహిం చారు .ముఖ్యంగా వర్షాకాలం సీజన్ వ్యాధుల పట్ల జాగ్రత్తగా ఉండాలని మరియు మురికినీటి నిల్వలను ఉండకుండా చూసుకోవాలని పిచ్చిమొక్కలు లేకుండా పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలి స్వచ్ఛమైన త్రాగునీటిని వాడాలని ఈ సందర్భంగా వార్డు ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో కొమ్ము నర్సింగరావు, మరియు చింతల కిష్టయ్య, చింతల బాలరాజు, దండ బోయిన సాయిబాబా, దండ బోయిన నవీన్, సుంకరి యాదయ్య, చింతల సంపత్, వార్డు ఆఫీసర్ గంగాధర్, తదితరులు పాల్గొన్నారు.

# చేర్యాల మున్సిపాలిటీలో డ్రై డే -ఫ్రైడే కార్యక్రమం



మనప్రజాప్రతినిధి దినపత్రిక, చేర్యాల, జనగామ నియోజకవర్గం: జనగామ నియోజకవర్గం. చేర్యాల మున్సిపాలిటీలో అన్ని వార్డులలో డ్రై డే ఫ్రైడే నిర్వహించడం జరిగింది. పగిలిపోయిన డబ్బాలలో టైర్లలో వ్యర్థంగా ఉన్న పూల కుండీలలో ఇతర కుండీలలో నీరు నిలిచి ఉండడం ద్వారా విష జ్వరాలు వస్తాయి కాబట్టి వాటిని తొలగించడం జరిగింది. మరియు ట్యాంకుల దగ్గర శుభ్రం చేసి బ్లీచింగ్ పౌడర్ వేయడం జరిగింది. మోరీలు తీయించడం జరిగింది. చెత్త ఎక్కడైనా పేరుకుపోయి ఉంటే వాటిని తొలగించడం జరిగింది. దారీకి అడ్డంగా వస్తున్న చెట్ల కొమ్మలను కూడా తొలగించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో కమిషనర్ నాగేందర్, మేనేజర్ ప్రభాకర్, వార్డు ఆఫీసర్లు, శానిటేషన్ సిబ్బంది, పాల్గొన్నారు.

# చేర్యాల పట్టణంలోSIR పై అవగాహన కార్యక్రమం



మన ప్రజా ప్రతినిధి దినపత్రిక,చేర్యాల,జనగామ నియోజకవర్గం :జనగామ నియోజకవర్గం.చేర్యాల పట్టణంలో SIR పై అవగాహన గురించి కాంగ్రెస్ పార్టీ జనగాం నియోజకవర్గ ఇన్చార్జ్,మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్ రెడ్డి,ఆదేశాల మేరకు జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు పూర్మ ఆగం రెడ్డి,చేర్యాల పట్టణ అధ్యక్షుడు దాసరి శ్రీకాంత్,జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి అందె నాని బాబు,జిల్లా కాంగ్రెస్ పార్టీ స్పోక్ పర్సన్ కాటం సంజీవయ్య,కొమరవెల్లి దేవస్థాన డైరెక్టర్ కాటం శ్రీనివాస్,పాల్గొని ప్రజలకు అవగాహన కల్పించారు.కాంగ్రెస్ పార్టీ నాయకులు,బి ఎల్ ఎ.లకు మరియు బి ఎల్ ఓ.లకు వార్డు ఇంచార్జీలతో అవగాహన కల్పించారు.అలాగే కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు,బిఎల్ఎ. లు చేర్యాల పట్టణంలో ఒక్క ఓటు మిస్ కాకుండా చూడాలని అన్నారు.ఈ సందర్భంగా వారు ఇంటింటికి తిరిగి ప్రజలకు అవగాహన,కల్పించారు.ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు ఎంతో విలువైనదని అన్నారు.ఇంకా ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు,పాల్గొన్నారు.

# సదాశివపేటలో బంద్ విజయవంతం




సదాశివపేట మండల్//(మన ప్రజా ప్రతినిధి) :విద్యారంగ సమస్యలు వెంటనే పరిష్కరించాలని ప్రభుత్వానికి డివైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ డిమాండ్ విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం డివైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ విద్యార్థి యువజన సంఘాల ఆధ్వర్యంలో శుక్రవారం సదాశివపేటలో నిర్వహించిన బంద్ విజయవంతమైంది.ఈ సందర్భంగా డివైఎఫ్ఐ సంగారెడ్డి జిల్లా కార్యదర్శి అనిల్ మాట్లాడుతూ, ప్రైవేటు విద్యాసంస్థల్లో అధిక ఫీజులను ప్రభుత్వం కట్టడి చేయాలని, పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్ షిప్‌లను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అలాగే ప్రభుత్వ పాఠశాలలను మూసివేయాలనే ఆలోచనను ప్రభుత్వం విరమించుకోవాలని కోరారు.ప్రభుత్వ పాఠశాలలు ప్రారంభమై నెల రోజులు గడిచినా ఇప్పటికీ విద్యార్థులకు యూనిఫాంలు అందించలేని దుస్థితి నెలకొనడం బాధాకరమన్నారు. రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో పెద్ద సంఖ్యలో ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగా ఉన్నాయని, మండల విద్యాధికారులు (ఎంఈవోలు), జిల్లా విద్యాశాఖాధికారులు (డీఈవోలు) వంటి కీలక పోస్టులు కూడా ఖాళీగా ఉండడం వల్ల విద్యా వ్యవస్థపై తీవ్ర ప్రభావం పడుతోందని అన్నారు. వెంటనే అన్ని ఖాళీ పోస్టులను భర్తీ చేసి ప్రభుత్వ విద్యను బలోపేతం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.అనంతరం విద్యార్థులు పట్టణంలో ర్యాలీ నిర్వహించి తహసీల్దార్ హరిచంద్ర ప్రసాద్ కి వినతిపత్రం సమర్పించారు.ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ సంగారెడ్డి జిల్లా కార్యదర్శి అనిల్, పట్టణ నాయకులు శ్రీకాంత్, నవీన్, రాజు, విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.


# విశ్రాంత ఉపాధ్యాయుడి మరణం ముమ్మాటికీ ప్రభుత్వ హత్యే

**-బకాయిల కోసం కోర్టుల చుట్టూ తిరిగి..చివరకు బలవన్మరణం**
**-రిటైర్మెంట్ బకాయిలే మల్లయ్య ప్రాణాలు తీశాయి**
**-కాంట్రాక్టర్ల చెల్లింపులు ఆపితే రిటైర్మెంట్ బకాయిలన్నీ చెల్లించవచ్చు**
**-విశ్రాంత ఉద్యోగుల సమస్యలు వెంటనే పరిష్కరించాలి**
**-రిటైర్మెంట్ బకాయిలు వెంటనే విడుదల చేయాలని డిమాండ్**
**-మల్లయ్య కుటుంబానికి ఆర్థిక సాయంతో పాటు కుటుంబ సభ్యుడికి ఉద్యోగం ఇవ్వాలి**
**-రిటైర్డ్ ఉద్యోగి ఆత్మహత్యపై రేవంత్ ప్రభుత్వంపై ఎమ్మెల్యే పల్లా తీవ్ర ఆగ్రహం..**



మనప్రజాప్రతినిధి దినపత్రిక,జనగామ నియోజకవర్గం: జనగామ నియోజకవర్గం.ప్రభుత్వం నుంచి రావాల్సిన రిటైర్మెంట్ బకాయిలు అందక ఆర్థిక,మానసిక వేదనతో రిటైర్డ్ ఉద్యోగి మల్లయ్య ఆత్మహత్యకు పాల్పడటం అత్యంత బాధాకరం విశ్రాంత ఉపాధ్యాయుడి మరణం ముమ్మాటికీ ప్రభుత్వ హత్యేనని జనగామ ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి,రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.శుక్రవారం జనగామ జిల్లా కేంద్రంలోని పూర్ణిమ కాలనీలో ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడిన రిటైర్డ్ ఉపాధ్యాయుడు పగిడిపల్లి మల్లయ్య కుటుంబాన్ని ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి స్థానిక బీఆర్ ఎస్ నాయకులతో కలిసి పరామర్శించారు.ఈ సందర్భంగా మల్లయ్య,చిత్రపటానికి పూలు చల్లి నివాళులు అర్పించారు.అనంతరం మృతుడి భార్య అనిత, కుమారుడు భార్గవ్‌ను ఓదార్చి వారికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి,మాట్లాడుతూ..ఉపాధ్యాయుడిగా దాదాపు ముప్పై ఐదు సంవత్సరాలు సేవలందించిన మల్ల య్యకు ఉద్యోగ విరమణ అనంతరం రావాల్సిన పీఎఫ్,జీపీఎఫ్,గ్రాట్యుటీతో పాటు ఇతర రిటైర్మెంట్ బకాయిలను ప్రభుత్వం చెల్లించ కపోవడంతో హైకోర్టును ఆశ్రయించాల్సి వచ్చిందన్నారు.బకాయిల కోసం పలుమార్లు అధికారుల చుట్టూ తిరిగినా,కోర్టును ఆశ్రయించినా న్యాయం జరగలేదని అన్నారు.కూతురు వివాహం కోసం చేసిన అప్పులు,వాటిపై పెరిగిన వడ్డీలు తీర్చలేక తీవ్ర మనోవేదనకు గురైన మల్లయ్య,తనలాంటి విశ్రాంత ఉద్యోగులు ఇలాంటి పరిస్థితుల్లో ఆత్మహత్యలకు పాల్పడవద్దని లేఖ లో పేర్కొంటూ చివరకు బలవన్మరణానికి పాల్పడటం అత్యంత విషాదకరమని అన్నారు.జీవితాంతం ఇతరులకు సేవ చేసిన వ్యక్తి చివరికి ప్రభుత్వ నిర్లక్ష్యానికి బలికావడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు.డబ్బులు లేక ఆసుపత్రుల్లో చేరలేక మరణించిన విశ్రాంత ఉద్యో గులు ఉన్నారని,ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరణించిన తర్వాత బిల్లులు కూడా చెల్లించలేని పరిస్థితులు ఎన్నో ఉన్నాయని అన్నారు.ఇలాంటి ఘటనలు జరుగుతున్నా ప్రభుత్వానికి ఏమాత్రం చలనం లేదని విమర్శించారు.ప్రభుత్వం అప్పుల గురించి మాట్లాడటం మానేసి, కాంట్రాక్టర్లకు చెల్లించే నిధులను ఒక్కరోజు నిలిపివేసినా విశ్రాంత ఉద్యోగుల రిటైర్మెంట్ బెనిఫిట్స్ అన్నీ చెల్లించవచ్చని సూచించారు. రిటైర్మెంట్ బకాయిల కోసం కార్యాలయాలు,కోర్టుల చుట్టూ తిర గాల్సిన పరిస్థితి రావడం అత్యంత దురదృష్టకరమని పేర్కొన్నారు.ప్రభుత్వం వెంటనే స్పందించి పెండింగ్‌లో ఉన్న అన్ని రిటైర్మెంట్ బకా యిలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు.అనంతరం మృతుడి కుటుంబానికి తక్షణ ఆర్థిక సహాయం అందించడంతో పాటు కుటుంబ సభ్యుడికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలి.అలాగే ఈ ఘటనపై సమగ్ర విచారణ జరిపించి,బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు కలెక్టర్



మన ప్రజాప్రతినిధి కొండపాక మండల్:రోగులకు వైద్య సేవలు అందించే క్రమంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే అందుకు బాధ్యులపై శాఖపరమైన చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ హైమావతి జిల్లా వైద్యాధికారినీ ఆదేశించారు.శుక్రవారం ఉదయం కొండపాక మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించి రోగులకు అందించే వైద్య సేవలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంకి ఉదయం 9:58 నిమిషాలు అటెండర్ తప్ప మెడికల్ ఆఫీసర్ నుండి కింది స్థాయి సిబ్బంది వరకు గైర్హాజర్ కావడం తొ ఆగ్రహం వ్యక్తం చేశారు.జిల్లాలోని అన్ని ప్రభుత్వ ఆసుపత్రులలో సమయ వేళలు పాటించని వైద్యులు కిందిస్థాయి సిబ్బంది అందరిపైన కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా వైద్యాధికారికి ఫోన్ ద్వారా ఆదేశించారు.గ్రామీణ నిరుపేదలకు ప్రభుత్వ ఆసుపత్రులలో మెరుగైన వైద్యం చేయడం కోసం ప్రభుత్వం అన్ని సదుపాయాలు కల్పించిందని, ప్రతి ఒక్కరు ఓపికగా, రోగులకు అందుబాటులో ఉంటూ మెరుగైన వైద్యం చేయాలని, విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని హెచ్చరించారు.

# మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన ప్రముఖులు



మన ప్రజాప్రతినిధి దినపత్రిక, కొమురవెల్లి, జనగామ నియోజకవర్గం: జనగామ నియోజకవర్గం. కొమురవెల్లి మండలం, రసులాబాద్ గ్రామానికి చెందిన చిందు యక్షగాన కళాకారుడు గడ్డం రఘుపతి అనారోగ్యంతో మృతి చెందగా మృతుని కుటుంబం నిరుపేద కావడంతో ఉండడానికి ఇల్లు లేక స్థలం లేక చాలా దీన అవస్థలో కుటుంబం ఉండగా మానవత దృక్పథంతో అంత్యక్రియలకు రసూలాబాద్ గ్రామ సర్పంచ్ పచ్చిమడ్ల స్వామి అనూష గౌడ్ ఐదు వేల రూపాయలు, తపస్ పల్లి సర్పంచ్,పుట్ట కనకరాజు ఐదు వేల రూపాయలు,అయినాపూర్ సర్పంచ్ ఏర్పుల కళ్యాణి కృష్ణ రెండు వేల రూపాయలు,అయినాపూర్ మాజీ సర్పంచ్ మెరుగు శ్రీనివాస్ గౌడ్ మూడు వేల రూపాయలు,రసులాబాద్ ఉపసర్పంచ్ ఎర్రోళ్ల సుదర్శన్ రెండు వేల రూపాయలు,ఐనాపూర్ గ్రామ కార్యదర్శి రాజు వేయి రూపాయలు ఆర్థిక సాయం అందించి ఆ కుటుంబానికి కొండంత ధైర్యం అందించి అంత్రక్రియలు నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా ఆర్థిక సాయం అందజేసిన వారికి తెలంగాణ సాంస్కృతిక సారధి పిన్నింటి రత్నం,నిరుద్యోగ కళాకారుల రాష్ట్ర కార్యదర్శి పిన్నింటి దాసు,కవి గాయకులు పిల్లుట్ల శ్యాంసుందర్,సాయిలు,పరశురాములు,కృతజ్ఞతలు తెలియజేశారు.

# ప్రభుత్వ పాఠశాలల మూసివేత నిర్ణయాన్ని విరమించుకోవాలి



మన ప్రజా ప్రతినిధి దినపత్రిక,చేర్యాల, జనగామ నియోజకవర్గం :జనగామ నియోజకవర్గం.ప్రభుత్వ పాఠశాల మూసివేత నిర్ణయాన్ని వెంటనే ప్రభుత్వం వెనక్కి తీసుకోవాలని ఏఐఎస్ఎఫ్ మాజీ ఉమ్మడి వరంగల్ జిల్లా ఉపాధ్యక్షులు అందె అశోక్ డిమాండ్ చేశారు.విద్యారంగ సమస్యల పరిష్కారానికి వామపక్ష విద్యార్థి సంఘాలు ఇచ్చిన బంద్ పిలుపుమేరకు శుక్రవారం చేర్యాల మండల వ్యాప్తంగా ఏఐఎస్ఎఫ్,ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలను తరగతులు బహిష్కరించారు.ప్రైవేటు పాఠశాలలు,తెరుచుకోలేదు.విద్యాసంస్థల బంద్ విజయవంతమైంది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..విద్యాహక్కు చట్టం ప్రకారం ప్రైవేటు బడుల్లో పేద విద్యార్థులకు ఇరవై ఐదు శాతం సీట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఏకరూప దుస్తుల్ని వెంటనే అందజేయాలన్నారు.పదహారు వస్తువులతో కూడిన కిట్స్ అందించాలన్నారు.ప్రతి పాఠశాలలో కంప్యూటర్ ల్యాబ్ ను అందుబాటులోకి తేవాలని,ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ,ఎంఈఓ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని,రేషనలైజేషన్ పేరుతో ప్రభుత్వ పాఠశాల విలీనం పాఠశాలలను తగ్గింపు చేసే నిర్ణయాన్ని విరమించుకోవాలని డిమాండ్ చేశారు.డీఎస్సీ నిర్వహించి తక్షణమే ఉపాధ్యాయ ఖాళీలను భర్తీ చేయాలన్నారు.విద్యార్థులకు పెండింగ్లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్స్ స్కాలర్షిప్ లు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.విద్యారంగంలో నెలకొన్న అనేక సమస్యలను వెంటనే పరిష్కారం చేసి విద్యాభివృద్ధికి ప్రభుత్వం కృషి చేయాలని కోరారు.కార్యక్రమంలో విద్యార్థి నాయకులు పోరండ్ల చందు,కరెడ్ల రంజిత్ రెడ్డి,ఎండీ.అజీమద్దిన్,వెంకట్,నరేష్,తదితరులు పాల్గొన్నారు.

# ఆయిల్‌పామ్ మొక్కలు నాటే కార్యక్రమం ప్రారంభించిన సర్పంచ్





మనప్రజాప్రతినిధి కొండపాక /కుకునూరుపల్లి: మండలంలోని తిప్పారం గ్రామంలో శుక్రవారం రోజు మెగా ఆయిల్‌పామ్ ప్లాంటేషన్ డ్రైవ్ (ఎన్ యంఈఓ -ఒపీ )కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన రైతు సోమాలేటి వరలక్ష్మి మూడు ఎకరాల వ్యవసాయ క్షేత్రంలో ఆయిల్‌పామ్ మొక్కలను నాటారు. రైతులు పంటల వైవిధ్యీకరణతో పాటు అధిక ఆదాయం పొందేలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న జాతీయ తినదగిన నూనెల మిషన్ ఆయిల్‌పామ్( ఎన్ యం ఈఓ-ఒపీ) పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని గ్రామ సర్పంచ్ బద్రప్ప , మండల వ్యవసాయ అధికారి గోవిందరాజు రైతులకు సూచించారు.ఆయిల్‌పామ్ సాగు ద్వారా దీర్ఘకాలికంగా అధిక ఆదాయం లభిస్తుందని, ప్రభుత్వం మొక్కలు, సాంకేతిక సలహాలు మరియు వివిధ ప్రోత్సాహకాలను అందిస్తున్నందున అర్హులైన రైతులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ కుకునూర్పల్లి ఏఈఓ శ్రీహరి, ఆయిల్ ఫెడ్ ఫీల్డ్ ఆఫీసర్ రాజు,సుధాకర్ డ్రిప్ అధికారి శ్రీనివాస్ తోపాటు గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

మన ప్రజా ప్రతినిధి



## SIR ప్రక్రియలో ఓటు గల్లంతు కాకుండా జాగ్రత్తగా తీసుకోవాలి సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అందె అశోక్



మన ప్రజా ప్రతినిధి దినపత్రిక,చేర్యాల, జనగామ నియోజకవర్గం:జనగామ నియోజకవర్గం.ప్రతీ ఒక్కరూ ూ×= ప్రక్రియను సద్వినియోగం చేసుకోవాలని,ఓటు గల్లంతు కాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అందే అశోక్ సూచించారు.శుక్రవారం ఆకునూరు గ్రామంలో తమ ఎన్యుమరేషన్ ఫారాలను బీఎల్ ఓ లకు అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేంద్ర ఎన్నికల సంఘం చేపట్టిన ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (సర్) ప్రక్రియలో భాగంగా ప్రతి ఓటరు తమ వివరాలను ధృవీకరించుకోవాలని, ఏమైనా తప్పులు ఉంటే సరి చేసుకోవాలని,బీఎల్ఓ లు గ్రామంలో ప్రతి ఇంటికి తిరిగి ఎన్యుమరేషన్ ఫారాలు పూర్తిస్థాయిలో అందజేసి వివరాలు సేకరించి త్వరితగతిన ఆన్ లైన్ లో నమోదు చేయాలన్నారు.ఈ సర్ ప్రక్రియను నిర్లక్ష్యం చేయకుండా ఓటు హక్కు కలిగి ఉన్న ప్రతి ఒక్కరు సర్ ప్రక్రియలో సరి చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సూర సంపత్,అనుముల రాజశేఖర్ రెడ్డి,బీఎల్ఓ లు మంతపురి లక్ష్మణ్,ఉల్లెంగుల ప్రణీత,అనుముల విజయ,తదితరులు పాల్గొన్నారు.

## రాంసాగర్ గ్రామంలో సీసీ రోడ్డు పనులకు శ్రీకారం




మన ప్రజాప్రతినిధి దినపత్రిక,చేర్యాల, జనగామ నియోజకవర్గం :జనగామ నియోజకవర్గం. కొమురవెల్లి మండలం, రాంసాగర్ గ్రామంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (వీ+చీ=జు+టా) నిధులు ఐదు లక్షలతో ఎస్సీ కాలనీలో చేపట్టనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులను శుక్రవారం రోజున గ్రామ ప్రజాప్రతినిధులు, నాయకులు భూమిపూజ నిర్వహించి లాంఛనంగా ప్రారంభించారు.గ్రామంలో మెరుగైన రహదారి సౌకర్యం కల్పించడంతో పాటు ప్రజలకు సౌకర్యవంతమైన రాకపోకలు కల్పించాలనే ఉద్దేశంతో ఈ పనులు చేపట్టినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ ఏసిరెడ్డి మల్లారెడ్డి,వార్డు సభ్యులు చింతల కరుణాకర్,గంగుల ఐలయ్య,తాడూరి రమేష్,తాడూరి కవిత పాల్గొన్నారు.అలాగే గ్రామ నాయకులు అక్కెనపల్లి ప్రవీణ్ రెడ్డి,గుండా చంద్రం,యాదవ రెడ్డి,నర్సింహారెడ్డి,చింతల రమేష్,శెట్టిపల్లి విజేందర్ రెడ్డి,అక్కెనపల్లి సత్తిరెడ్డి,తాడూరి రవి,తాడూరి పరమేష్,తాడూరి నీలవ్వ,తాడూరి నరేష్,గిద్దల యాదగిరి,గుజ్జు రాజయ్య,తాడూరి యాదగిరి,తాడూరి మహేందర్,వెంకటేష్,గ్రామ పెద్దలు,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.ఈ సందర్భంగా గ్రామ ప్రజాప్రతినిధులు మాట్లాడుతూ,గ్రామాభివృద్ధికి అవసరమైన మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని,సీసీ రోడ్డు నిర్మాణంతో గ్రామ ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యం అందుబాటులోకి వస్తుందని తెలిపారు. పనులను నాణ్యతతో,నిర్ణీత గడువులో పూర్తి చేయాలని సంబంధిత అధికారులను కోరారు.

## జర్నలిస్టులకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పించాలి....




మన ప్రజా ప్రతినిధి అక్బర్ పేట భూంపల్లి మండల్ :జర్నలిస్టులకు రాష్ట్రవ్యాప్తంగా ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సదుపాయం కల్పించాలని కోరుతూ టి డబ్ల్యూ జే ఎఫ్ రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు శుక్రవారం రోజున జిల్లా టి డబ్ల్యూ జే ఎఫ్ అధ్యక్షుని ఆధ్వర్యంలో స్థానిక డిపో అసిస్టెంట్ మేనేజర్ కనకలక్ష్మి కి వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు సత్తు మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టులకు ఆర్టీసీ బస్సుల్లో ఉచితంగా ప్రయాణించే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. జర్నలిస్టులు ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా సేవలందిస్తున్నారని, తెలంగాణ లో మహిళలకు ఉచిత ప్రయాణ సదుపాయం కల్పించిన ప్రభుత్వం పరిమిత సంఖ్యలో ఉన్న జర్నలిస్టులకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించకపోవడం బాధాకరమని అన్నారు. ప్రభుత్వం, ఆర్టీసీ సంస్థ చాలా ఏళ్ళుగా జర్నలిస్టులకు ఆర్టీసీ బస్సుల్లో 1/3 రాయితీ పై ప్రయాణ సౌకర్యం కల్పిస్తున్నప్పటికీ పేరుకే 1/3 కానీ జర్నలిస్టుల నుంచి 50 శాతం చార్జీలు వసూలు చేస్తున్నారని అన్నారు. వార్తల సేకరణకు ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించే జర్నలిస్టులకు ప్రయాణ చార్జీలు భారమవుతుందని,దీనిని దృష్టిలో పెట్టుకొని జర్నలిస్టులకు రాష్ట్ర వ్యాప్తంగా ఉచిత ప్రయాణం, ఇతర రాష్ట్రాలకు 1/3 రాయితీ సదుపాయం కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు యాదగిరి, దుబ్బాక అధ్యక్షుడు సిద్ధిరాములు, నాయకులు ఆకుల రాములు, గడ్డం స్వామి , కృష్ణం రాజు తదితరులు పాల్గొన్నారు.


## లక్ష రూపాయల [1,00,000/-] నగదు స్కాలర్‌షిప్‌ను అందజేశారు



మన ప్రజా ప్రతినిధి అక్బర్పేట భూంపల్లి మిడిదొడ్డి మండల దుబ్బాక నియోజకవర్గం :సిద్దిపేట జిల్లా.మిడిదొడ్డి మండల పరిధిలో కొండాపూర్ గ్రామంలో కొండాపూర్ జెడ్పీహెచ్ఎస్ విద్యార్థినికి 1 లక్ష శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ స్కాలర్‌షిప్ మిరుదొడ్డి, సిద్దిపేట జిల్లా:పదో తరగతి ఫలితాల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ప్రోత్సహించడంలో భాగంగా, సిద్దిపేట జిల్లా మిరుదొడ్డి మండలం కొండాపూర్ జిల్లా పరిషత్ హైస్కూల్‌కు చెందిన విద్యార్థినికి భారీ స్కాలర్‌షిప్ లభించింది. టెన్త్ క్లాస్‌లో అత్యధిక మార్కులు సాధించి మండలంలోనే టాప్‌గా నిలిచిన మండల వర్ష అనే విద్యార్థినికి శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ సంస్థ తరపున లక్ష రూపాయల (1,00,000/-) నగదు స్కాలర్‌షిప్‌ను అందజేశారు.ఈ సందర్భంగా పాఠశాలలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో విద్యార్థిని వర్షకు ఈ స్కాలర్‌షిప్ బహుకరించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ డెవలప్‌మెంట్ ఆఫీసర్ సాయి దినేష్ మాట్లాడుతూ:"గ్రామీణ ప్రాంతాల్లోని ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకుంటూ అద్భుతమైన ప్రతిభ కనబరిచే విద్యార్థులను ఆర్థికంగా చేయూతనిచ్చి, వారి ఉన్నత చదువులకు మార్గం సుగమం చేయడమే మా సంస్థ ముఖ్య ఉద్దేశం. వర్ష లాంటి ప్రతిభావంతులైన విద్యార్థులు భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలి."ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం (పాఠశాల యాజమాన్యం) మరియు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థినికి లక్ష రూపాయల ఆర్థిక సహాయం అందించి, ఆమె ఉన్నత చదువులకు తోడ్పాటునందించిన శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ సంస్థకు మరియు డెవలప్‌మెంట్ ఆఫీసర్ సాయి దినేష్‌కు పాఠశాల యాజమాన్యంకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసింది.

## రెండేళ్లలో ప్రతి రైతుకూ మ్యాప్‌తో కూడిన 'భూదార్'





మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక ఖమ్మం జిల్లా:భూ భారతి'తో సరికొత్త భూ విప్లవం.. చింతకాని సభలో మంత్రి పొంగులేటి కీలక ప్రకటన ముల్లుమాడ్ రైతులకు సీఎం రేవంత్, డిప్యూటీ సీఎం భట్టి చేతుల మీదుగా రికార్డుల పంపిణీ రెండేళ్లలోనే 71 వేల ఉద్యోగాల భర్తీ.. త్వరలోనే మరో 20 వేల నోటిఫికేషన్లు మహిళా సంఘాలకు సున్నా వడ్డీకే రూ.63 వేల కోట్లు.. ప్రతిపక్షాల అబద్ధాల ప్రచారాలపై మంత్రి పొంగులేటి ఫైర్ చింతకాని: "భూభారతి కార్యక్రమం ద్వారా రాష్ట్రంలో భూ రికార్డుల ప్రక్షాళనకు శ్రీకారం చుట్టాం. రాబోయే రెండేళ్లలో రాష్ట్రంలో ఉన్నటువంటి ప్రతి భూమినీ సర్వే చేసి, సాగులో ఉన్న ప్రతి రైతుకు మ్యాప్‌తో కూడిన 'భూదార్' కార్డును అందజేస్తాం" అని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి స్పష్టం చేశారు. చింతకాని మండలం జగన్నాథపురం వద్ద రాష్ట్ర రైతాంగానికి రూ.9 వేల కోట్ల 'రైతు భరోసా' నిధులను జమ చేసిన సందర్భంగా నిర్వహించిన చారిత్రాత్మక 'రైతు ఆశీర్వాద సభ'లో ఆయన మాట్లాడారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ , పలువురు మంత్రులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్న ఈ వేదికపై మంత్రి పొంగులేటి భూ సంస్కరణలతో పాటు ప్రభుత్వ ప్రగతిని వివరించారు.ముల్లుమాడ్‌లో పైలట్ ప్రాజెక్ట్ సక్సెస్! ఇప్పటికే ప్రతి జిల్లాలో 70 గ్రామాల్లో భూభారతి పనులు శరవేగంగా జరుగుతున్నాయని మంత్రి పొంగులేటి తెలిపారు. పైలట్ ప్రాజెక్ట్ కింద మధిర నియోజకవర్గంలోని ముల్లుమాడ్ రెవెన్యూ గ్రామంలో సర్వే పూర్తి చేసి, సుమారు 476 మంది రైతులకు మ్యాప్‌లతో కూడిన భూదార్ కార్డులను సిద్ధం చేశామన్నారు. ఈ సభా వేదికపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క చేతుల మీదుగా రైతులకు ఈ కార్డులను పంపిణీ చేయడం జరిగిందని, రాబోయే రోజుల్లో రాష్ట్రవ్యాప్తంగా అందరికీ ఇదే పద్ధతిలో కార్డులు ఇస్తామని మంత్రి ప్రకటించారు.నిరుద్యోగులకు వరం... మహిళలకు అండ! ఈ రెండున్నర ఏళ్లలోనే సుమారు కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలనే దృఢ సంకల్పంతో మహిళా సంఘాలకు రూ.63 వేల కోట్లను సున్నా వడ్డీకే అందించిన ఘనత తమ ప్రభుత్వానిదేనని మంత్రి కొనియాడారు. నిరుద్యోగ యువతను ఆదుకునేందుకు మొదటి రెండేళ్లలోనే రికార్డు స్థాయిలో 71 వేల ఉద్యోగాలను భర్తీ చేశామని, రాబోయే కొద్ది రోజుల్లోనే మరో 17 వేల నుంచి 20 వేల ఉద్యోగాలకు నోటిఫికేషన్లు ఇవ్వబోతున్నామని సగర్వంగా ప్రకటించారు.అవినీతి పిల్లర్లపై కాళేశ్వరం.ప్రస్తుత ప్రజా ప్రభుత్వం కేవలం మాటలకే పరిమితం కాలేదని, చేతల్లో చూపిస్తోందని మంత్రి అన్నారు. గత పాలకులు తాము చేసిన తప్పులను, అబద్ధాలను ఈ ప్రభుత్వంపై రుద్దాలని చూస్తున్నారని మండిపడ్డారు. "ఎన్నికల ముందే చెప్పాం... కాళేశ్వరం ప్రాజెక్టులోని ప్రతి పిల్లర్‌లోనూ అవినీతి కొట్టొచ్చినట్లు కనిపిస్తోందని. ఇవాళ అదే నిజమైంది" అని విమర్శించారు. నీటిపారుదల శాఖపై ప్రతిపక్షాలు చేస్తున్న ఆరోపణలు హాస్యాస్పదంగా ఉన్నాయని, అబద్ధాల ప్రచారం మానుకోకపోతే ప్రజలు రాబోయే రోజుల్లోనూ తగిన బుద్ధి చెప్పడం ఖాయమనీ హెచ్చరించారు.పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లే లక్ష్యం! అర్హులైన ప్రతి పేదవాడికి ఇల్లు అందించడమే రేవంత్ అన్న నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం ముఖ్య ఉద్దేశమని మంత్రి పొంగులేటి స్పష్టం చేశారు. ఇప్పటికే ప్రభుత్వం ఇళ్ల స్థలాల పంపిణీకి సంబంధించి రెండవ విడత పూర్తి చేసిందని, రాబోయే రోజుల్లో మిగిలిన విడతలను కూడా శరవేగంగా పూర్తి చేసి లబ్ధిదారులకు ఇళ్లు అందజేస్తామని హామీ ఇచ్చారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం ప్రారంభించిన సర్పంచ్



మన ప్రజా ప్రతినిధి కొండపాక మండల్: పరిధిలోని గిరాయిపల్లి గ్రామంలో ఇటీవల మంజూరు అయిన ఇందిరమ్మ ఇండ్లు ముక్కెర కావ్య,మేకల యాదవ్వ ఇండ్లకు శుక్రవారం రోజు సర్పంచ్ ల ఫోరమ్ అధ్యక్షుడు గిరాయిపల్లి సర్పంచ్ సంజీవరెడ్డి ఆధ్వర్యంలో కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వెంకటేశ్వర్లు హౌసింగ్ ఏఇ శిల్పా పంచాయతీ కార్యదర్శి స్నేహ ప్రియ ఉప సర్పంచ్ దొబ్బెట రాజు వార్డు మెంబర్లు జీల రజిత దెబ్బేట పోచయ్య, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు

## బాలాజీనగర్ ఎంపీపీఎస్ పాఠశాలలో కలెక్టర్ ఆకస్మిక తనిఖీ






మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక సూర్యాపేట జిల్లాఅడ్మిషన్ల పెరుగుదలపై హర్షం కోదాడ మండల పరిధిలోని బాలాజీనగర్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల (ఎంపీపీఎస్) ను కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవర్ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలోని తరగతి గదులను సందర్శించిన ఆయన, విద్యార్థుల విద్యా ప్రమాణాలను స్వయంగా పరిశీలించారు.రెండో మరియు మూడో తరగతి విద్యార్థులతో ఆల్ఫాబెట్స్, తెలుగు గుణింతాలు బోర్డుపై రాయించి చదివించారు. అలాగే ఇంగ్లీష్ టెక్స్ట్ బుక్ లోని లెసన్స్ ని కూడా విద్యార్థులతో చదివించారు. చిన్న పిల్లలైనప్పటికీ విద్యార్థులు తడబడకుండా, స్పష్టంగా చదవడం పట్ల కలెక్టర్ సంతృప్తిని వ్యక్తం చేశారు.గత ఏడాది కంటే ఈ విద్యాసంవత్సరం అడ్మిషన్లను 10 శాతం పెంచాలని కలెక్టర్ ముందే లక్ష్యంగా నిర్దేశించారు. అయితే ఈ పాఠశాలలో గతేడాది 42 మంది విద్యార్థులుండగా, ఈసారి కొత్తగా మరో 34 అడ్మిషన్లు పెరిగాయి. కలెక్టర్ ఇచ్చిన టార్గెట్ కంటే దాదాపు 40 నుంచి 50 శాతం అదనంగా కొత్త అడ్మిషన్లను సాధించి రికార్డు సృష్టించడం పట్ల ఆయన పాఠశాల సిబ్బందిని ప్రత్యేకంగా అభినందించారు.షేక్‌హ్యాండ్ ఇచ్చి ప్రత్యేక అభినందనలు పాఠశాలలో అడ్మిషన్ల పెరుగుదల, విద్యార్థుల ప్రతిభ, క్రమశిక్షణ పట్ల ఎంతగానో ఆకట్టుకున్న కలెక్టర్ ప్రధానోపాధ్యాయురాలికి, ఉపాధ్యాయ బృందానికి ప్రత్యేకంగా షేక్‌హ్యాండ్ ఇచ్చి మరీ అభినందించారు. చాలా కష్టపడి పనిచేస్తున్నారు, ఇలాగే కొనసాగించండి" అంటూ కొనియాడారు. అనంతరం అక్కడే ఉన్న హైస్కూల్ విభాగంలో కూడా కాసేపు పర్యటించి ప్రధానోపాధ్యాయులతో మాట్లాడారు.

## డంపింగ్ యార్డు ఎత్తివేత పోరాట కమిటి యాప్రాల్ చైర్మన్ గా నర్సింహ్మా, కన్వీనర్ గా సాయికుమార్




మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక మేడ్చల్ :ప్రకటించిన జవహర్ నగర్ డంపింగ్ యార్డు ఎత్తివేత పోరాట కమిటీ చైర్మన్ షేక్ షావలి, కన్వీనర్ ఉమామహేష్.సిఎంఎస్ జయక్క అధ్యక్షతన గురువారం రోజు సాయంత్రం జరిగిన రౌండ్ టేబుల్ సమావేశం.శాశ్వతంగా డంపింగ్ యార్డు ఎత్తివేయాలని పోరాడుతున్న జవహర్ నగర్ డంపింగ్ యార్డు ఎత్తివేత పోరాటకమిటికి అనుబంధంగా యాప్రాల్ పోరాట కమిటి గురువారం రోజు ఏర్పడింది. జవహర్ నగర్ పోరాటకమిటి కో కన్వీనర్, సిఎంఎస్ జయ అధ్యక్షతన 2026, జూలై-9 న, స్థానిక యాప్రాల్ కంటోన్మెంట్ పరిధిలో గల భగత్ సింగ్ నగర్, సిపిఐ కార్యాలయంలో వ్యక్తులు, ఉద్యమ సంస్థలు, రాజకీయ పార్టీల ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా జవహర్ నగర్ పోరాటకమిటీ చైర్మన్ షేక్ షావలి, కన్వీనర్ ఉమామహేష్ హాజరయ్యి ప్రసంగించారు. రాంకీ చెత్త డంపింగ్ యార్డు సమస్య చాల ప్రమాదకరంగా మారిందని, ప్రజల ఆరోగ్యాలను, వారి జీవన ప్రమాణాలను, పర్యావరణాన్ని దెబ్బతీస్తున్న జవహర్ నగర్ డంపింగు తొలగింపే లక్ష్యంగా యాప్రాల్ డంపింగ్ యార్డు ఎత్తివేత పోరాట కమిటీగా ఏర్పాడి, మరో తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంగా మలచడానికి మరియు జవహర్ డంపింగ్ యార్డు ఎత్తివేత పోరాట కమిటి ఉద్దేశ్యాలను, లక్ష్యాలను ప్రజలలో తీసుకెళ్ళి, ప్రజల బాగస్వామంతో బలంగా రాజీలేని ప్రజా పోరాటాలకు సన్నదం అవ్వాలని పిలుపునిస్తూ యాప్రాల్ పోరాటకమిటి చైర్మన్, పికెఎం నాయకులు రాజానర్సింహ్మా, కన్వీనర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు సాయికుమార్ మరియు కో కన్వీనర్లు బీఆర్ఎస్ బి.శోభ, బిజేపీ జే.పర్వతాలు, టీఆర్ఎస్ పద్మజా, చంద్రయ్య, శ్రీనివాస్ లను షేక్ షావలి, ఉమామహేష్ ప్రకటించారు.ఈపై కార్యక్రమంలో జవహర్ జేఏసి గౌరవ సలహాదారులు, మాజీ ఉపసర్పంచ్ నర్సింహ్మా గౌడ్, కో కన్వీనర్లు సిపిఐ(ఎం.ఎల్) న్యూడెమోక్రసీ అనురాధ, సిపిఐ టి.శంకర్, బహుజన సత్త నాయకులు బండకింది సింగరాయ గౌడ్, పిఓడబ్ల్యూ (విముక్తి) పెర్క సునీత, పిడిఎం చంద్రమౌళి కమిటీ సభ్యులు పిఓడబ్ల్యూ డి.స్వరూప, లక్ష్మీబాయి, సిఎంఎస్ అల్లూరి సావిత్రి, కళాకారుడు వెంకటాచారి, జర్నలిస్ట్ కొన్నెవేణు పాల్గొని నూతనంగా ఏర్పడిన కమిటీ సభ్యులను అభినందించిన వారిలో ఉన్నారు. అలాగే రౌండ్ టేబుల్ సమావేశంలో తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలకు అండగా ప్రభుత్వం మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి



మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక సూర్యాపేట జిల్లా:కారుణ్య నియామక పత్రాలు అందజేసిన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి రెవెన్యూ శాఖలో ముగ్గురికి ఉద్యోగ అవకాశం నియామక పత్రాలు అందుకున్న లబ్ధిదారులువిధి నిర్వహణలో ఉండగా మరణించిన ప్రభుత్వ ఉద్యోగుల కుటుంబాలకు అండగా ఉంటామని రాష్ట్ర నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పునరుద్ఘాటించారు. రెవెన్యూ శాఖలో కారుణ్య నియామకాల కింద ఎంపికైన ముగ్గురు అభ్యర్థులకు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ చేతుల మీదుగా నియామక పత్రాలను అందజేశారు.బాధిత కుటుంబాల్లో వెలుగులుచనిపోయిన ఉద్యోగుల వారసులకు అర్హతను బట్టి జూనియర్ అసిస్టెంట్లుగా, ఆఫీస్ సబార్డినేట్లుగా నియమిస్తూ ప్రభుత్వం ఈ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. కుటుంబ పెద్దను కోల్పోయి ఇబ్బందుల్లో ఉన్న వారికి ఈ ఉద్యోగాల ద్వారా భరోసా లభిస్తుందని ఆకాంక్షించారు. బాధ్యతాయుతంగా పనిచేసి ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని అభ్యర్థులకు సూచించారు. ఉద్యోగ అవకాశం కల్పించినందుకు లబ్ధిదారులు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి, ప్రభుత్వానికి, జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## జులై13న టి.డబ్ల్యూ.జే.ఎఫ్ ఆధ్వర్యంలో మేడ్చల్ కలెక్టరేట్ ముందు నిరసన



మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక మేడ్చల్:జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ మేడ్చల్ నియోజకవర్గ కన్వీనర్ అంబాల విష్ణు పిలుపు..జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న ఆందోళన కార్యక్రమంలో భాగంగా (టి డబ్ల్యూ జె ఎఫ్) జులై13,వ తేదీన మేడ్చల్ కలెక్టర్ ఆఫీస్ ముందు ధర్నా ను విజయవంతం చేయాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) మేడ్చల్ నియోజకవర్గం కన్వీనర్ అంబాల విష్ణు పిలుపునిచ్చారు.జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం మరింత చొరవ చూపాలని అభిప్రాయపడ్డారు.ఈ నెల13న జిల్లా కలెక్టర్కు వినతిపత్రాలు అందజేసి నిరసనలు తెలిపామని తెలిపారు.15న రాష్ట్ర సమాచార కమిషనర్ కార్యాలయం వద్ద భారీ ధర్నా నిర్వహించనున్నట్టు ప్రకటించారు.జర్నలిస్టుల హెల్త్కార్డుల విషయంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని అన్నారు.హెల్త్ కార్డులు నిమ్స్ ఆస్పత్రి మినహా ఏ ఇతర కార్పొరేట్ ఆస్పత్రుల్లో పని చేయడం లేదని వ్యాఖ్యనించారు. వెంటనే జర్నలిస్టులందరికీ నూతన హెల్త్కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు.జర్నలిస్టుల ఇండ్ల స్థలాల విషయంలో క్యాబినెట్ సబ్ కమిటీ ఇండ్ల స్థలాలపై నిర్ణయం తీసుకోకపోవడంతో కార్యాచరణ ముందుకు సాగడం లేదని తెలిపారు.ఇండ్ల స్థలాల విషయంలో సర్కారు జర్నలిస్టులకు ఆశలు కల్పించి ఆ తర్వాత వారి ఆశలపై నీళ్లు చల్లుతోందని విమర్శించారు.అక్రిడిడేషన్ కార్డుల పంపిణీ ఆలస్యమవుతున్నదని,అర్హులైన జర్నలిస్టులకు వెంటనే అక్రిడిడేషన్ కార్డులు పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు.అక్రిడేషన్ కార్డులు ఆలస్యం కావడంతో బస్పాసులు రాక జర్నలిస్టులు ఇబ్బందులు పడుతున్నారని గుర్తేచేశారు.జర్నలిస్టులకు పెన్షన్ రూ.10వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.ప్రయివేట్,కార్పొరేట్ విద్యా సంస్థల్లో జర్నలిస్టుల పిల్లలకు వంద శాతం ఫీజు రాయితీ ఇవ్వాలని కోరారు.దీనిపై వెంటనే రాష్ట్ర ప్రభుత్వం జీవో విడుదల చేయాలని విష్ణు విజ్ఞప్తి చేశారు.

## ఆరోగ్యంగా జీవించే హక్కును గుర్తించండి




మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక మేడ్చల్:జవహర్ నగర్ డంపింగ్ యార్డు ప్రమాద తీవ్రతపట్ల ఆందోళన వ్యక్తం చేస్తూ, మాజీ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి చంద్రకుమార్ వ్యాఖ్య.బాలాజీనగర్ లోగల అంబేద్కర్, బాబుజగ్జీవన్ రామ్ విగ్రహాలకు పూలమాలల సమర్పణ.జవహర్ నగర్ డంపింగ్ యార్డు ఎత్తివేత పోరాటకమిటి కో కన్వీనర్ అధ్యక్షతన జరిగిన పాదయాత్ర.జవహర్ నగర్ రాంకీ చెత్త డంపింగ్ యార్డు యాజమాన్యం నిభంధనలకు విరుద్దంగా వ్యవహారిస్తున్న నేపథ్యంలో చట్టపరమైన చర్యలు చేపట్టి, పర్యావరణ శాస్త్రవేత్తలు వ్యక్తం చేసిస్తున్న ఆందోళనలు, సూచనలను పరిగణనలోకి, ఆరోగ్యంగా జీవించే హక్కును గుర్తించి, శాశ్వతంగా జవహర్ నగర్ డంపింగ్ యార్డు తొలగించాలని మాజీ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి చంద్రకుమార్ రాష్ట్ర ప్రభుత్వాన్నికి సూచించారు. భారత రాజ్యాంగం కల్పించిన ప్రజాస్వామిక హక్కుల పరిరక్షణలో బాగంగా ఇక్కడి డంపింగ్ యార్డు బాదిత ప్రాంతాల ప్రజలకు కూడ వర్తిస్తాయని గుర్తుచేశారు. ఇక్కడ నివస్తున్న లక్షలాది ప్రజలతోపాటు సకల జీవరాశుల మనుగడను దెబ్బతీయడం రాజ్యాంగ స్పూర్తికి విఘాతం అని అన్నారు. 2026, జూలై-10న శుక్రవారం రోజు కీసర సర్కిల్, జవహర్ నగర్ జీహెచ్ఎంసీ పరిధిలోగల శాంతినగర్, వై.యస్.ఆర్.నగర్ ప్రాంతాల్లో జరిగిన పాదయాత్రను ముఖ్య అతిథిగా విచ్చేసిన జస్టిస్ చంద్రకుమార్ ప్రారంభించారు. అంతకు ముందు బాలాజీనగర్ లోగల అంబేద్కర్, బాబుజగ్జీవన్ రామ్ విగ్రహాలకు పూలమాలలు సమర్పించారు. ఈ సందర్భంగా చంద్రకుమార్ మాట్లాడుతూ ప్రజల జీవించే హక్కులో బాగంగా, ఆరోగ్య భద్రత, పర్యావరణ పరిరక్షణ కొరకు ఉద్యమిస్తున్న సామాజిక ఉద్యమ సంస్థలకు ప్రజలు, ప్రజాస్వామిక మేదావులు అండగా నిలబడాలని కోరారు. ఈ పోరాటం ఏ ఒక్కరిది కాదని, రాజ్యాంగ బద్దంగా ఇక్కడి బాదిత ప్రాంత ప్రజల పౌర ప్రజాస్వామిక హక్కుల కొరకు నిరసనలు, ఆందోళనలు తెలియజేసే హక్కులు ఉన్నాయనిఉద్ఘాటించారు. మాజీమంత్రి ప్రజాప్రతినిధి, పోరాటకమిటి కో కన్వీనర్ ఏ.సుబ్రమణ్యం అధ్యక్షణ జరిగిన కార్యక్రమంలో ఐ.ఎఫ్.టి.యు., పోరాట కమిటీ చైర్మన్ షేక్ షావలి, సిపిఐ, పోరాట కమిటీ కన్వీనర్ ఉమామహేష్, గౌరవ సలహాదారుడు, మాజీ ఉపసర్పంచ్ ఆర్. నర్సింహ్మా గౌడ్, కో కన్వీనర్స్ సిపిఎం శివన్నారాయణ, సిపిఐ(ఎం.ఎల్) న్యూడెమోక్రసీ అనురాధ, సిపిఐ(ఎం.ఎల్) మాస్ లైన్ గద్దం సదానందం, టిఆర్ఎస్- జాగృతి మేక లలిత యాదవ్, బీఎస్పీ బిర్రు యాకస్వామి, పికెఎం డి.జాన్, బహుజనసత్త సింగరయ్య గౌడ్, టీజేఏసీ బద్రగామ ఆంజనేయులు, పిఓడబ్ల్యూ (విముక్తి)పెర్క సునీత, టియుసిఐ వి.ప్రవీణ్, ఐ.ఎఫ్.టి.యు. పి.శివబాబు, సిపిఐ టి.శంకర్, పిడిఎం చంద్రమౌళి, ఏ.ఐ.ఎఫ్.టి.యు.వై మల్లేష్, మరియు కమిటీ సభ్యులు పిఓడబ్ల్యూ డి.స్వరూప, లక్ష్మీ బాయి, జయసుధ, బాధ్యత. ఎన్.ఆర్.కె.ఎస్. సూర వెంకన్న, సిఎంఎస్ జయ, అల్లూరి సావిత్రి, ఫాతిమా, బండ్లగూడ ఎం సురేందర్, యాప్రాల్ చైర్మన్ రాజానర్సింహ్మ, ప్రజాకళాకారుడు వెంకటాచారి, టియుజేఏసి కళాకారిణి తుమ్మరాణి, న్యూడెమోక్రసీ అరుణ, బహుజన రక్షణ సమితి మహ్మద్ జావేద్, ఈస్ట్ నందమూరి నగర్ గుండెరాజు, జర్నలిస్ట్ కొన్నెవేణు, చికెన్ యాదగిరి తదితరులు ఈపై కార్యక్రమంలో పాల్గొన్న వారిలో ఉన్నారు.

## వాసన్ ఐ కేర్ ఆసుపత్రిని ప్రారంభించిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక మేడ్చల్:డాఆర్.ఏఎస్ రావు నగర్లో నూతనంగా ఏర్పాటు చేసిన వాసన్ ఐ కేర్ (ఏ ఎస్ జి) ఆసుపత్రిని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఘనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆసుపత్రి నిర్వాహకులు ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికి, ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ, ఆధునిక వైద్య సదుపాయాలతో కూడిన కంటి ఆసుపత్రి ఉప్పల్ నియోజకవర్గ ప్రజలకు అందుబాటులోకి రావడం సంతోషకరమని తెలిపారు. నాణ్యమైన వైద్య సేవలు ప్రజలకు చేరువ కావడం ద్వారా కంటి సంబంధిత వ్యాధుల నిర్ధారణ, చికిత్స మరింత సులభతరం అవుతుందని పేర్కొన్నారు. ప్రజలు తమ కంటి ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపుతూ, అవసరమైన సమయంలో నిపుణుల సలహాలు తీసుకోవాలని సూచించారు.ఆసుపత్రి వైద్య బృందం ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలియజేస్తూ, అత్యాధునిక సాంకేతికతతో నాణ్యమైన కంటి వైద్య సేవలను ప్రజలకు అందిస్తామని తెలిపారు. కార్యక్రమం అనంతరం ఎమ్మెల్యే ఆసుపత్రి విభాగాలను పరిశీలించి, నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు.


## అక్రిడేషన్ కార్డు

తెలంగాణలోని అన్ని జిల్లాలకు అవకాశం ఉంటుంది.మన సంస్థ ఆధ్వర్యంలో అక్రిడేషన్ కార్డులు అందుబాటులో ఉన్నాయి.-జర్నలిస్టులు, రిపోర్టర్లు, మీడియా ప్రతినిధులు ఈ అవకాశాన్ని వినియోగించుకోండి.-ఈరోజే సంప్రదించి మీ అక్రిడేషన్ కార్డు కోసం నమోదు చేసుకోండి.ఆసక్తి ఉన్నవారు వెంటనే కాల్ చేయండి నాకు : 90320 51026నిబంధనలు మరియు అర్హతల ప్రకారం మాత్రమే అక్రిడేషన్ కార్డులు జారీ చేయబడతాయి.



